ప్రజాశక్తి
తూర్పుగోదావరి
గురువారం
ఆగస్టు - 15
2019
పేజీలు 12

# ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత : మంత్రి సురేష్

కాకినాడ జెఎన్‌టియులో వైఎస్ఆర్ విగ్రహానికి మంత్రులు, ఎంపీ, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం

ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్కిల్ డెవలపమెంట్ సెంటర్లను పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి చేసి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. ప్రయివేటు, డీమ్డ్ యూనివర్సిటీలే కాకుండా ప్రభుత్వ యూనివర్శిటీలు కూడా అంతర్జాతీయస్థాయికి ధీటుగా ఉండాలన్నారు. యూనివర్సిటీలు నాక్, ఎన్ఐఎ గుర్తింపు తప్పకుండా పొందాలన్నారు. జెఎసిటియుకె ఆంధ్రా యూనివర్శిటీ, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలు అంతర్జాతీయస్థాయి ర్యాంకింగ్‌లో ముందుండాలన్నారు. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల ఖాళీలను అవసరం మేరకు భర్తీ చేస్తామన్నారు. 1 : 2 : 4 నిష్పత్తిని పాటిస్తామన్నారు. విద్యార్థి, ఉపాధ్యాయుల నిష్పత్తిని కూడా పాటించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కమిటీ వేశామన్నారు. అనంతరం అలూమినీ ఆడిటోరియంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో

మంత్రి మాట్లాడారు. ఈకార్యక్రమంలో మంత్రి విశ్వరూప్, ఎంపీ గీతా విశ్వనాథ్, ప్రభుత్వ విప్ దాడిశెట్టి రామలిగేశ్వరరావు (రాజా), ఎంఎల్‌సిలు రాము సూర్యారావు, ఐ.వెంకటేశ్వరరావు, కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కలెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి, జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొఫెసర్ ఎం.రామలింగరాజు పాల్గొన్నారు.